చిన్నకథ

రచన
శ్రీ ఓగేటి శివరామకృష్ణ

టెలిగ్రాం ★

"బ్రదర్....పెరీ సీరియస్....స్టాట్సు....ఇలావుంది యశోద"టెలిగ్రాంలో. ఆ రోజు శనివారం అయినా వచ్చేవారం డిగ్రీ ఇన్‌స్పెక్షన్ నుండటంవల్ల అత్యంత శ్రద్ధతో కాంపోజిషను పుస్తకాలు సరిదిద్దుకుంటున్న యశోధరరావు ఆ టెలిగ్రాం అందుకొని కొద్దికాలం నిశ్చేష్టుడైపోయాడు. కొద్ది నిముషాల అనంతరం ఏలాగో తేరుకొని "అన్నయ్యా!" అని అతడు బావురుమన్నాడు.

వంటింట్లో, వంటపని చూసుకుంటున్న—అతడి భార్య వరలక్ష్మి, ప్రక్కవాటాలో కాపురం వుంటున్న గుమాస్తా రాఘవయ్యగారూ ఒక్కమాటుగా అతడిదగ్గరకు "ఏమిటండీ!"—అంటూ వచ్చారు. అప్పటికి పుదయం తొమ్మిదిన్నర గంట లయి వుంటుంది.

"ఏముందీ? నా కొంప మునిగింది....ఎవరయితే నా కిటువంటి భవిష్యత్తు నిర్మించి, ఇంత అన్నంతినటానికి వీలుకల్పించారో—వాళ్లు చచ్చిపోయారు"—అంటూ యశోధరరావు తిరిగి బావురుమన్నాడు.

"ఎవరండీ?"—కళ్ళల్లో నీళ్ళు నిలుస్తుంటే అడిగింది వరలక్ష్మి.

"ఇం కెవ్వరూ? నా అన్నయ్య....నా కర్వస్వం...."

వరలక్ష్మీగూడా తీడ్పు ప్రారంభించింది. వ్యాంకు ఏజెంటు రాఘవయ్యగారు తెలతెలబోతూ, "ఏమండీ? టెలిగ్రాం వచ్చిందా? ఎప్పుడూ పోతే!" అంటూ యశోధరరావు చేతిలో టెలిగ్రాం పుచ్చుకు పరీక్షగా చదివి, మరింత తెల్లబోతూ, "అందులో అలా లేదు కదండీ?" అన్నాడు.

వరలక్ష్మీ భర్తవయిపు అదుర్దాగా చూసింది. అన్న చనిపోయిన దుఃఖంలో మునిగివున్న యశోధరరావుకు రాఘవయ్యగారి మాటలు రుచించలేదు. అతడు ఏడుస్తూనే, "అందులో అలా లేకపోతేనేం బాబూ? అన్నయ్య నిజంగా చచ్చిపోయే వుంటాడు. లేకుంటే—దాలా ప్రమాదంగా వుందనీ, వెంటనే బయలుదేరి రావలసిందనీ టెలిగ్రాం ఎందుకిస్తారు? టెలిగ్రాం భాష అర్థం ఇదేకదా?....నొంట్లో బాగులేనట్లుగా తరచు వుత్తరాలు వస్తున్నాయిగా" అన్నాడు.

యశోధరరావు మాటలివ్వటికి రాఘవయ్యగారికి వచ్చినట్లున్నాయి. టెలిగ్రాఫి భాషలో "పెరీ సీరియస్"అంటే చనిపోయినట్లుగా అర్థం చేసుకోవడంలో తప్పేంలేదనుకున్నాడాయన. ఇంతకీటం అనారోగ్యంగా వుంటున్నట్లుగా వుత్తరాలు ఏలాగా వస్తున్నాయి కనుక యశోధరరావు వూహే నిజమే అయివుంటుందని రాఘవయ్యగారు రమకొన్నాడు. అందువల్ల కీడార్చే ధోరణిలో, "అయ్యో! యశోధరరావుగారూ! మీ కెంతకష్టం వచ్చింటుందీ!"—అన్నాడు.

"కష్టం మేమిటండీ! నే కటికదుర్మార్గుడ్ని తెస్సుకు రెండు మాసాలుగా వొంట్లో బాగుండ వన్నారు....చూడలావికయినా పోవి వరమ కీరాకడ్డి. నన్ను ముక్కలు చేసినా పాపం లేదు. ఎప్పటి కప్పుడే వెళ్ళి చూదాం—అనుకుంటూ ఆశ్రద్ధ చేశాను. నా బ్రతుకుతెరువు యేర్పరిచిన అన్నను ఆఖరి క్షణాల్లో నయినా చూడలేక పోయాను."

"అంతే! అంతే!" వారివల్లనే మే మీస్థితికి వచ్చాం. తమ్ముడికోసం ఆయన యెంతో త్యాగం చేశారు" అంటూ వరలక్ష్మి ఏడువ సాగింది. అప్పటికి చుట్టుప్రక్కల ఆడకాళ్ళు వీధి అరుగుమీదకు, వచ్చి, వింతగా—వరలక్ష్మీ వయపూ, యశోధరరావు వయపూ చూస్తున్నారు.

అవును—వరలక్ష్మి అన్న మాటల్లో అసత్యం యేమాత్రం లేదుకూడాను, యశోధరావు పట్టణవస్తుడే తల్లిని మ్రింగాడు, అయిదు సంవత్సరాల వయస్సు వచ్చేసరికి దగ్గువల్ల—మంచంపట్టి తండ్రి చనిపోయేడు. అప్పటి నుంచీ అన్న జోగారావు. ఒడిన యశోదల సంరక్షణలో అతడు పెరిగాడు. స్వతహాగా వాళ్లకు తండ్రివల్ల లభించిన ఆస్తిపాస్తులులేవు నౌకరీ చేసుకు బ్రతకటమే! యశోధరరావు అన్న జోగారావుకు భార్య యశోదద్వారా రెండెకరాల పొలం, ఒక వెంకుటిల్లూ అమె తల్లి మరణంతో సంక్రమించాయి. అవి పగ్రామానికే చెందిన వవటంవల్ల, అక్కడ లభించిన వుద్యోగం చూసుకొంటూ పొలం పుట్రలు వృద్ధిచేస్తూ యశోధరరావును పెద్దచేసి బి. ఏ. వరకూ చదివించాడు జోగారావు యశోదకూడా మరదిని తన బిడ్డకిందనే చూసుకుంది తన ఆస్తిలో మరదికోసం ఎంత భర్త వెచ్చించినా-ఆమె నోరు మెదిల్చింది కాదు, పైగా భర్త సమిసందించేది: మరదిని దయతో చూసేది....

పైగా యశోధరరావు బి. ఏ ప్యాసయిన కొద్ది కాలానికే-అయిదువేల కట్నంతో అతడికి పెండ్లయి ది, కట్నం డబ్బు అన్నచేతిలో పెట్టాడు యశోధరరావు భార్య సలహామీద-తనవద్ద-తనవద్ద నిలువివున్న— రెండువేలు దానికి జతపరచి-తమ్ముడిపేర రెండు యిరాలు సుక్షేత్రం కొన్నాడు జోగారావు.... ఇంతేందకూ—తమ్ముడి కోసం అన్న జోగారావు అనేక త్యాగాలు చేశాడు. అంతెందుకూ బి ఇడి ట్రెయినింగయి-వుద్యోగంకోసం యశోధరరావు తెగిడుగుతూంటే ఆ పని తన నెత్తిమీద పెట్టుకొని—ఎంతో ప్రయాసపడి—వ్యక్తిగానికి దూరంగావున్న—బెజవాడ మునిసిపల్ హైస్కూలులో వుద్యోగం యిప్పించింది జోగారావే!

ఈ విధంగా తన అభివృద్ధికి అనేక విధాల మార్గాలు చూపిన అన్న—జోగారావు గత రెండు మాసాలనుంచీ అనారోగ్యంతో బాధపడుతున్నాడు....ఏవేవో మందులు పుచ్చుకొంటున్నట్లూ—కొంచెం నయంగా వుంటున్నట్లూ ప్రతి వుత్తరంలో జోగారావు వ్రాస్తున్నా—అది తమ్ముడు యశోధరరావుకు సంతృప్తి కల్గించటంలేదు. ఎప్పటి కప్పుడే—అన్నను చూసివద్దా మనుకుంటూంటాడు యశోధరరావు కానీ—యితర వ్యాపకాలవల్లా—బడివల్లా వెళ్ళటం ఆశ్రద్ధ అయిపోతూంది....అయినా యోగక్షేమాలు సక్రమంగా వాళ్ళమధ్య సాగుతూనే వుండేవి....

ఇంత క్రితం వుత్తరంలో, యశోధరరావుకు, వొడిన యశోద...."ఒకమారు వచ్చి చూసి పోవలసిం"దంటూ వ్రాసింది. నిజానికి యశోధరరావుకు—వాళ్లూ, వాళ్ళకు యితరూ తప్పితే వేరు దిక్కెవ్వరూ? ఏలాగయినా—ఇనస్పెక్ష నవటంతోటే అనవరాన్ని బట్టి అయి దారురోజులు యేదో రకపు సెలవు తప్పక పెట్టి అన్న దగ్గరకు వెళ్ళవద్దా మనుకుంటున్నాడు యశోధరావు కానీ ఆ ఆలోచన అలా వుండగానే యిలా టెలిగ్రాం వచ్చింది!

అన్నను తలచుకు—యశోధరరావూ—బావగారినీ—తోటికోడలి దుస్థితినీ—తలచుకొన్నా వరలక్ష్మీ తెగ యేడుస్తున్నాడు.

పావుగంట కాలం గడిచింది....

రాఘవయ్యగారు నెమ్మదిగా వూపిరి విడిచి, "జరిగి పోవలసిందే జరిగిపోయింది. మరి ఏడ్చితే మాత్రం వుపయోగం యేమిటీ? ముందు సంగతి చూసుకోవాలి కాని"—అన్నాడు!

"కళ్ళనీళ్ళు తుడుచుకు వరలక్ష్మీ భర్త వైపు చూసింది!

"బానందీ"—గద్గదికస్వరంతో అన్నాడు యశోధరరావు.

"పావం! అక్క బావిడకు తల్లి తాలూకు వా కైవరయినా వున్నారా?"—రాఘవయ్యగారు ప్రశ్నించారు!

"పిల్లలు తప్పితే—కావలసిన వాళ్ళు మరెవళ్ళూ అక్కడ లేరండి"—బిక్కగా ముఖం పెట్టి అన్నాడు యశోధరరావు

"అక్కయ్యా! నీ కెంత కష్టం వచ్చిందమ్మా! నన్ను నీ కూతురు క్రింద చూసుకొనే దానివి"—అని తిరిగి బావురుమంది వరలక్ష్మి.

యశోధరరావుకు తిరిగి యేదో జ్ఞాపకం వచ్చింది! అతడు తిరిగి యేడ్చు మొదలు పెట్టాడు.

"యశోధరరావుగారూ! మీకు నిజంగా మతిపోతూంది. ఉత్తినే అలా యేడుస్తూ కూర్చుంటే ప్రయోజనం యేమిటి చెప్పండి? చనిపోయిన ఆయన యేలాగా తిరిగి రాదు కదా? విద్యాబుద్ధులు చెప్పించి, మిమ్మల్ని ప్రయోజకుల చేసిన మీ అన్నగారిని మీరు మరువగలరా? కానీ విధి అలా నిర్ణయించింది! అలా జరిగిపోయింది—ఇక గతాన్ని తలచుకు విచారిస్తే చచ్చినవాళ్లు బ్రతికిరారు కదా? మరి దుఃఖం దిగమ్రింగి—ముందు కార్యక్రమం సంగతి ఆలోచించి—మీకు—మీ అన్నగారి మీద వున్న ప్రేమను ఋజువు చేసుకోండి"—రాఘవయ్యగారి మాటలంటూ యశోధరరావు వైపు చూశాడు.

యశోధరరావు దుఃఖం దిగమ్రింగుతూంటే—అవునన్నట్లుగా భర్తవైపు చూసింది వరలక్ష్మి.

"ఏం చేయమా? ఏం చేయటానికి నాకు తోచటం లేదే?"

రాఘవయ్యగారు పెద్దగా ఆలోచించినట్లున్నారు: "తోచకపోటం యేమిటండీ? కావలసిన వాళ్ల మరెక్కడ యెవరూ లేనప్పుడు—పాపం వాళ్ళక్కడ యెందుకూ? వెంటనే అనాకవల్లి వెళ్ళి తీసుకు వచ్చేయండి"—అన్నా డాయన.

"మరి...."—యశోధరరావు యేమిటో చెప్పబోతూంటే—తిరిగి రాఘవయ్యగారే "అవన్నీ....నెమ్మదిని మీరు తిరిగి వెళ్ళి పరిష్కారం చేసుకు రావచ్చుండీ! ప్రస్తుతంలో వాళ్ల అక్కడ వుండటం అనవసరంకదా?—మిమ్మల్ని యింత అభివృద్ధికి తీసుకువచ్చిన అన్నగారి భార్యనూ, ఆయన పిల్లలనూ—చూడవలసిన బాధ్యత మీదేగదా మరి?"—అన్నాడు.

"అవును నా ఆస్తి పోయినా సరే....నా కష్టినంతా ధారపోసి వాళ్ళను పెద్దవాళ్ళనూ ప్రయోజకుల్ని చేస్తాను అలా చేయకుంటే నా మనస్సు తృప్తిపడదు. అన్నయ్య ఆత్మ సంతోషించదు"

"అదుకనే....మీరు వెంటనే పోయి వాళ్ళను తీసుకురండి"

"మరి....కర్మ"—నెమ్మదిగా నాన్నుతూ అన్నాడు యశోధరరావు

"వాళ్ల ఏలాగూ యిక్కడకు వచ్చేస్తున్నారు కనుక—అది కూడా యిక్కడే చేసేయచ్చు. అక్కడ మనవారు లేనప్పుడు కర్మ మాత్రం అక్కడ జరవరం యేమిటి?"

"అంతేలెండి"—యశోధరరావు ఏమిటో ఆలోచించసాగాడు.

"ఏమిటండీ ...ఇంకా ఆలోచిస్తున్నారు....పూరీ ప్యాసింజరు....పన్నెండు గంటల వరకీహేను నిముషాలకే....మరి తెమలాలి"—అన్నా డాయన!

"తెమలడాని కేముందండీ .."—యశోధరావు విషయం చెప్పక నాన్నాడు.

"ఏమిటండీ?"

"ఏముందండీ నెలాఖరు. సమయానికి చేతిలో డబ్బులేకుండా పోయింది హృదయం వున్నా డబ్బు చేతిలోలేని ఆశక్తత నన్నిప్పుడు పీడిస్తోంది. నన్ను యన్నివిధాల అభివృద్ధికి తీసుకువచ్చిన అన్న—అవరి అవసరాలకు సహాయం—వినియోగించటానికి తగినమొత్తం దగ్గికలేని అసమర్థుడ్నీ అయిపోయాను కనీసం—ఈ సమయంలో అయిదు వంద లయినా కావాలి. ఏలాగో....ఏమో....నాకేం అర్థం కావటంలేదు"—యశోధరావు కళ్ళ నీళ్ళు పెట్టుకొన్నాడు.

రాఘవయ్యగారు కొంచెంసేపు ఆలోచించి: "ఆమాత్రానికి దిగులుపడకండి. యశోధరరావుగారూ! కష్టసుఖాలు ప్రతి వొక్కళ్ళకూ వుంటూంటాయి. ప్రస్తుతం నా దగ్గర ఒక యేభై రూపాయలున్నాయి. నే వ్యాంకుకు పోతున్నాను. ఒక్కమాటు అలా వచ్చారంటే—కాషియరు దగ్గర దాచిన ఆ మొత్తం ప్రస్తుతానికి మీ కివ్వగలను తిరిగి మీరు యిక్కడకు వచ్చేసరికి మిగిలిన మొత్తంకోసం మెక్కడైనా ప్రయత్నించుతా. తర్వాత మనం చూచుకోవచ్చు"—అన్నాడు.

"తమకు శ్రమ కల్గిస్తున్నానేమో!"—రాఘవయ్యగారు నెమ్మదిగా నవ్వాడు: "ఇందులో పెద్ద శ్రమ యేముందండీ? నే మెడుగున్న సాహాకార్లు అనేకమంది వున్నారు. ఎవళ్ళనో చేబదులు అడుగుతాను వాళ్ళకు మీకు సర్దుబాటయినపరదువాత యిచ్చేయచ్చు—అయినా — అవసర సమయాల్లో ఆదుకొనటానికి కాకుంటే-మాబోటి యిరుగు పొరుగువాళ్ళ వుపయోగం యేమిటండీ!"—అన్నా డాయన.

గడియారం పది గంటలు కొట్టింది.

"మీకు బండికి టయిమవుతూంది; అలా మీరు బ్యాంకుకు ఒకమారు వస్తే-ఆ లెక్కయిస్తాను. మరి పోతాను. వేగిరం తెమలండి" అంటూ రాఘవయ్యగారు, తన వాటాలోకి వెళ్లిపోయాడు.

"నేను ఒకమారు పోయి హెడ్మాష్టరును కలుసుకు, సెలవు పెట్టి వస్తాను"—అంటూ మీద ఖండువా వేసుకొని. టెలిగ్రామ్‌తో బయటకు సడిదాడు యశోధరరావు.

అంతవరకూ, బాటున నిల్చున్న అమ్మలక్కలూ రాఘవయ్యగారి భార్య లలితా యింట్లోకివచ్చి, వరలక్ష్మితో ఓదార్పుమాటలు చెప్పసాగారు.

* * *

మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుల కోసం-వారింటికి- బయిదాటుకి వెళ్ళిన యశోధరరావు-వారి దర్శనంకోసం నిరీక్షించటం తప్పనివరయ్యింది రాత్రి ప్రధానోపాధ్యాయులు వొంటి గంటవరకూ మేలుకువగావుండి అవతలయే స్కూలు యిన్‌స్పెక్షనుకు సంబంధించిన కాగితాలు చూచుకొన్నారట! అందువల్ల వారికి తగిన నిద్ర లేకపోయిందట. వారు వుదయం ఆరున్నర గంటలకు లేచి, కాలకృత్యాలు తీర్చుకొని కాఫీ సేవించి-బంట్రోతుతో-యెవరువచ్చినప్పటికీ, తన్ను లేపవద్దని చెప్పి నిద్రపోయారట....పదకొండుగంటలైనా వారు లేవలేదు తిరిగి, గడియారం ఆరగంట కొట్టింది! యశోధరరావు గుండె గతుక్కుమంది. బండికి తగినంత వ్యవధి లేదు.

ఏలాగయితేనేం-మరో అయిదు నిముషాలకు ఆయన లేచారు. లేచి, వీధిలోకి వచ్చి, యశోధరరావు కన్నర్తంతోటే-వారి కేదో జ్ఞాపకం రావటంవల్ల, అతగాడి యోగక్షేమాలు విచారించటం మాని, ఓ....మీరు సరిగ్గా సమయానికి వచ్చారు. నాకు రాత్రంతా . ఇనస్పెక్షను సేటుమెంటు తయారుచేయటంలో సరిపోయింది ఏలాగయితేనేం-అది పూర్తి చేశాను అది అయిదు కాపీలు కావాలి; కాపీలు సిద్ధంగా వున్నాయి కొంచెం ఆలశెవేసి పెబండి ఎల్లుండే ఇనస్పెక్షను మీ పర్యంతా పూర్తయింద? కాంపోజిషను పుస్తకాలు దిద్దేశారా?"—ఆయన యేమిటేమిటో అడిగారు యశోధరరావు—వెల వెలపోతూ — "ఒక మనవండి"—అన్నారు.

"ఏమిటి?"—ఆయన నవ్వారు!

టెలిగ్రాం ఆయనకు చూపి: "నాకు నాలుగు రోజులు సెలవు కావాలండి మా అన్నయ్య వోయాడు" అంటూ కళ్ళ నీళ్లు తెచ్చుకున్నాడు యశోధరరావు

"అయ్యో పాపం!"—అని, టెలిగ్రాం ప్రకారోగ్యం క్రింద రిమార్కులో ఒక ప్రత్యేక సెలవు తీసుకొని వారి విద్యార్థులు సరిగా రెండోరోజు, చాలవారికి వెంకటేశ్వరులను వ్యక్తిగతంగా సంప్రదించి వారి విద్యార్థులు సరిగా రెండోరోజు, 1951 మార్చి 1 వ తేదీన జి ఒ నెం 231 1951 నవంబరు